# జహీరాబాద్ నియోజకవర్గం





జహీరాబాద్ : బాగారెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న మాణిక్‌రావు సతీమణి మధులత



జహీరాబాద్ పట్టణంలో మధులతను సన్మానించి, ఆశీర్వదిస్తున్న మహిళలు



న్యాల్‌కల్ : మామిడ్గిలో మాణిక్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



న్యాల్‌కల్ : రేజింతల్ గ్రామంలోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

## కాంగ్రెస్‌ను నమ్మితే కన్నీళ్లే

- గ్యారెంటీలను నమ్మి మోసపోవద్దు
- కనిపిస్తున్న అభివృద్ధిని నమ్మండి
- బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి
- కారు గుర్తుకు ఓటు.. ప్రజలకు అండ
- ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలి
- ఊరూరా స్వాగతం పలికిన ప్రజలు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు

న్యాల్‌కల్/ జహీరాబాద్ / కోహీర్/ ఝరాసంగం, నవంబర్ 15 : కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న గ్యారెంటీ హామీలన్నీ గోల్‌మాల్ పథకాలని, వాళ్లను నమ్ముకుంటే కష్టాలు, కన్నీళ్లే మిగులుతాయని.. స్థానిక బిడ్డను తనను ఎన్నికల్లో అశీర్వదించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు కోరారు. న్యాల్‌కల్ మండలంలోని మామిడ్గి, రేజింతల్, రుక్మాపూర్, ముంగి తండా, తాట్‌పల్లి, టేకూర్, మిర్జాపూర్(ఎన్), ముంగి గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మాణిక్‌రావుకు మహిళలు తిలకం దిద్ది, మంగళ హారతులిచ్చి, పూలు చల్లతూ ఆత్మీయ స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను చైతన్యపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి, ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. కంటి ముందు కనిపిస్తున్న అభివృద్ధి పనులను గమనిస్తూ బీఆర్‌ఎస్‌కు ఓటేయాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ముందు వచ్చి, పోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదన్నారు. గ్యారెంటీ లేని పథకాలకు మోసపోవద్దని, బీఆర్‌ఎస్ చేసిన పనులను మరవద్దు సూచించారు.

**మోసపోతే కష్టాలే : ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం**

కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని, మోసపోతే కష్టాలు తప్పవని ఎస్సీ  కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ హెచ్చరించారు. ఆయా గ్రామాల్లో ప్రచారసభలో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్, విత్తనాలు, ఎరువుల కోసం గోసపడ్డ రోజులు గుర్తు తెచ్చుకోవాలన్నారు. కర్ణాటకలో గ్యారెంటీ పథకాలను తెలంగాణలో అమలు చేస్తామని కాంగ్రెస్ మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును గెలిపిస్తే రైతుబంధు ద్వారా ఎకరాకు రూ.16 వేలు, తెల్లరేషన్ కార్డు వారికి రూ. 5లక్షల బీమా, ఆసరా పింఛన్లు రూ.5 వేలు, రూ.400లకు గ్యాస్ సిలిండర్, అన్నపూర్ణ ద్వారా సన్న బియ్యం, సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళకు ప్రతినెలా రూ.3 వేల భృతి, ఆరోగ్య శ్రీ 15 లక్షల వైద్యాన్ని పొందవచ్చన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు..**

న్యాల్‌కల్ మండలంలోని మామిడ్గి, రేజింతల్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు సంతోష్‌కుమార్, విశ్వనాథ్‌పాటిల్, అంతప్ప, మాజీ సర్పంచ్ అశోక్, మల్లప్ప, పరమేశ్, రాములు, ధన్‌రాజ్, రాజశేఖర్, రషీద్, ఫిరోజ్, సలీం, నదీమ్‌మియా, అడిపప్ప, ఖాజమియా, బాబు, గణపతి, సందీప్‌రెడ్డి, సాంసన్, పెంటప్ప, లాజర్, సన్నీ, నర్సప్ప, కరుణాకర్, బాలయ్య, సందీప్ తదితరులు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గౌసుద్దీన్, ఆత్మకమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, భాస్కర్, వీరారెడ్డి, పాండురంగారావుపాటిల్, బస్వరాజ్ పాటిల్, పాండురంగారెడ్డి, శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, తుక్కారెడ్డి, ఎల్లారెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి, షఫీయొద్దీన్, హసన్, నర్సింహారెడ్డి, నిరంజన్‌రెడ్డి, భూమారెడ్డి, సర్పంచ్‌లు మారుతీయాదవ్, చంద్రన్న, కుతుబోద్దీన్, మల్లారెడ్డి, ఫీటర్‌రాజ్, అమీర్, ఎంపీటీసీలు దేశెట్టిపాటిల్, విజయలక్ష్మి, అప్పారావుపాటిల్ పాల్గొన్నారు.

**సంక్షేమ ప్రభుత్వానికి ఆశీర్వదించండి..**

**★ మాణిక్‌రావు సతీమణి మధులత ప్రచారం**

జహీరాబాద్ పట్టణం బాగారెడ్డిపల్లిలో ఎమ్మెల్యే సతీమణి మధులత ఇంటింటికీ తిరుగుతూ మాణిక్‌రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.  ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని మధులత కోరారు. ప్రచారంలో మాజీ కౌన్సిలర్, బీఆర్‌ఎస్ నేతలు నామ రవికిరణ్, బండి మోహన్, ఎర్రోళ్ల శివప్ప, రాకేశ్, పి.రాజు, వడ్డే శేఖర్, వడ్డే నగేశ్, సురేశ్, బండి రోజమ్మ, సరోజ, నీరుపమ్మ, బాగామ్మ, గోపమ్మ, పారమ్మ, సురేఖ, శకుంతలమ్మ పాల్గొన్నారు.

**స్థానిక వ్యక్తిని ఆశీర్వదించండి..**

**★ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు**

జహీరాబాద్ పట్టణంలో ఝరాసంగం మండలం చీలేపల్లి తండాకు చెందిన కాంగ్రెస్ నేతలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు మాట్లాడుతూ.. స్థానికుడు, బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు ఆశీర్వదించాలన్నారు. సమావేశంలో సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు వెంకటేశం పాల్గొన్నారు.

**గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం**

కోహీర్ మండలం గొటిగార్‌పల్లి, దిగ్వాల్, రాజనెల్లి గ్రామాల్లో మాణిక్‌రావును  గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు వాసునాయక్, నాయకులు ఆనంద్, తుక్కప్ప, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

### జహీరాబాద్, న్యాల్‌కల్, కోహీర్‌లో

## నేడు మంత్రి హరీశ్‌రావు పర్యటన

జహీరాబాద్/ న్యాల్‌కల్, నవంబర్ 15 : జహీరాబాద్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రచారంలో మంత్రి హరీశ్‌రావు హాజరవుతున్నారని బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం జహీరాబాద్‌లోని బసవ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 8:30 గంటలకు, న్యాల్‌కల్ మండలం హద్నూర్ గ్రామంలో 10 గంటలకు ప్రచారంలో పాల్గొంటారన్నారు. అనంతరం 11 గంటలకు జహీరాబాద్‌లోని షెట్కార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న ఎస్టీ ఆత్మీయ సమ్మేళనం, 12గంటలకు ఆతిథి హోటల్‌లో ఎరుకల సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతారని వివరించారు. 12:40 గంటలకు కోహీర్ పట్టణంలో నిర్వహించే ర్యాలీలో పాల్గొంటారన్నారు. మంత్రి హరీశ్‌రావు పర్యటనకు బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

**మంత్రి ప్రచార సభకు తరలిరావాలి**

న్యాల్‌కల్ మండలం హద్నూర్ గ్రామంలో నిర్వహిస్తున్న మంత్రి హరీశ్‌రావు ప్రచార సభకు బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్ కోరారు. డప్పూర్, అత్నూర్, మల్గి గ్రామాల్లో బుధవారం కార్యకర్తలతో రవీందర్ సమావేశం నిర్వహిచారు. ఎన్నికల్లో మాణిక్‌రావుకు మద్దతుగా మంత్రి హరీశ్‌రావు ప్రచారసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో వైస్‌ఎంపీపీ గౌసుద్ధీన్, నేతలు భాస్కర్, సంగ్రాంపటేల్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రవికుమార్, బీఆర్‌ఎస్వీ మండలాధ్యక్షుడు మారుతీయాదవ్ పాల్గొన్నారు.

## నామినేషన్ల ఉపసంహరణ పూర్తి

జహీరాబాద్, నవంబర్ 15 : జహీరాబాద్ శాసనసభ నియోజకవర్గంలో పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎర్రోళ్ల దీపక్, బేగరి దశరథ్, ఎడ్ల చంద్రశేఖర్, ఏర్పుల అశోక్, చంద్రశేఖర్, చంద్రశేఖర్ మేతరి తదితరులు నామినేషన్లు ఉపసంహరణ చేసుకున్నారని వివరించారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు, ఎన్నికల అధికారులు

ఝరాసంగం, నవంబర్15 : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం, కానుకలను తరలించేవారిపై జహీరాబాద్ పోలీసులు, ఎన్నికల అధికారులు నిఘా పెట్టారు. ఇందులో భాగంగా ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఝరాసంగం మండలం కుప్పానగర్ క్రాస్ రోడ్ వద్ద జహీరాబాద్ నుంచి బర్దిపూర్, ఎల్గోయి, ఝరాసంగం, రాయికోడ్ వైపు వెళ్లే వాహనాలను ఎఫ్ఎస్‌టీ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేశారు. ఎన్నికల అధికారి సాయికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని సూచించారు.



న్యాల్‌కల్ : మామిడ్గిలో మాట్లాడుతున్న ఎస్సీ కులాల సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఏర్పుల నరోత్తం



రేజింతల్‌లో మ్యానిఫెస్టో వివరిస్తున్న మాణిక్‌రావు



జహీరాబాద్ : ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన చీలేపల్లితండాకు చెందిన కాంగ్రెస్ నేతలు



న్యాల్‌కల్ : మామిడ్గిలో మ్యానిఫెస్టో వివరిస్తున్న మాణిక్‌రావు



న్యాల్‌కల్ : హద్నూర్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్



కోహీర్ : గొటిగార్‌పల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



ఝరాసంగం మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం